06ATP27_06ATP27.qxd 16-05-2023 PM 10:31 Page 1



## శ్రీ లక్ష్మి మహాయజ్ఞంలో పాల్గొన్న గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డా॥శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వామి



మహాయజ్ఞం కార్యక్రమంలో సందేశానిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహిస్తున్న అష్టోత్తర శత (108) కుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మి మహాయజ్ఞం కార్యక్రమంలో ఉరవకొండలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డా॥శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వామి పాల్గొన్నారు. ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఆయన 4వ రోజు సోమవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని సందేశానిచ్చారు. ఉత్తరాధికారి జగద్గురు డా॥శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వామి మాట్లాడుతూ యజ్ఞయాగాదులతో దేశం సుభీక్షమవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గతంలో ఎవ్వరూ తలపెట్టని విధంగా సకల జనుల క్షేమాన్ని కాంక్షిస్తూ, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్న సంకల్పంతో చేపట్టిన ఈ మహాయజ్ఞంవల్ల రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. యజ్ఞ ఫలంగా సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి అభివృద్ధి జరుగుతుందన్నారు. మహాక్రతువు విజయవంతం కావడానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, కమీషనర్ సత్యనారాయణ వారి సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారన్నారు.

## విసుగెత్తిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలు..!

**-పగలు, రాత్రి అన్న తేడా లేకుండా గంటల తరబడి అమలవుతున్న కోతలు-వేసవి ఉక్కపోతకు తోడు విద్యుత్ కోతలతో సతమతమవుతున్న ప్రజలు-విద్యుత్ కోతలపై స్పందించని ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు**



**ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త :** అప్రకటిత విద్యుత్ కోతలు ప్రజలను విసుగెత్తిస్తున్నాయి. పగలు రాత్రి అన్న తేడా లేకుండా లేడికి లేచిందే పరుగు అన్న చందంగా ఎప్పుడు పడితే అప్పుడు గంటల తరబడి విద్యుత్ కోతలు అమలు జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. ఎండలు మండిపోయి విపరీతమైన ఉక్కపోత ఉంటోందని ఇంట్లో ఫ్యాన్, ఏయిర్ కూలర్లు, ఏయిర్ కండీషనర్లు లేకుండా ఒక్క నిమిషం కూడా ఉండలేని పరిస్థితులు ఉండగా ఉన్నఫలంగా, ఇష్టారాజ్యంగా విద్యుత్ కోతలు విధిస్తుండటంతో భరించలేకపోతున్నామని వాపోతున్నారు. విద్యుత్ చార్జీల వాత పెడుతూనే విద్యుత్ సరఫరాలో కోతలు పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కనీస ం విద్యుత్ కోతలు ఎప్పుడెప్పుడు ఎంత సమయం ఉంటాయో ముందుగా ప్రకటిస్తే మా ఇబ్బందులేదో మేము పడతామని అంతే తప్ప ఇలా చెప్పాపెట్టకుండా కోతలు విధించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. వందలు, వేల రూపాయలు విద్యుత్ బిల్లులు కట్టించుకునే విద్యుత్‌శాఖ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యతను విస్మరిస్తోందని మండిపడుతున్నారు. విద్యుత్ కోత అనంతరం సరఫరా సమయంలో పదులసార్లు ట్రిప్ అవుతుండటంతో ఇంట్లోని విద్యుత్ పరికరాలు టీవీలు, ఫ్రిజ్జులు, ఫ్యాన్లు, ఏయిర్ కూలర్లు తదితర సామాగ్రి కాలిపోతున్నాయని దాదాపు నాలుగైదు నెలలుగా ఈ పరిస్థితులు ఉన్నా విద్యుత్ శాఖ పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు. విద్యుత్ పరఫరా పునరుద్ధరణ సమయంలో ఎందుకు ట్రిప్ అవుతోందో దాని పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాన్న విషయమై ఇక్కడి అధికారులు దృష్టి సారించకపోవడం ప్రజలకు శాపంగా పరిణమిస్తోంది. ప్రజలు అప్రకటిత విద్యుత్ కోతలు, సరఫరా పునరుద్ధరణ సమయంలో ట్రిప్ సమస్యలతో సతమతమవుతుంటే విద్యుత్‌శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులు చర్చించిన దాఖలాలు లేకపోగా నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కూడా పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

## చేనేత ముద్ర పథకం ద్వారా రూ.2 లక్షల వరకు రుణం..!

**- అవగాహన కార్యక్రమంలో చేనేత జౌళీశాఖ సహాయ సంచాలకులు ఎస్.అప్పాజీ**



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు ఎస్.అప్పాజీ

**ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త :** భారత ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న చేనేత ముద్ర పథకం ద్వారా చేనేత కార్మికులు 2 లక్షల రూపాయల వరకు బ్యాంకు రుణం పొందే వీలుంటుందని చేనేత జౌళీశాఖ జిల్లా సహాయ సంచాలకులు ఎస్.అప్పాజీ అన్నారు. చేనేత ముద్ర పథకంపై ఉరవకొండ ప్రాంత చేనేత కార్మికులకు పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని చేనేత జౌళీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా మండల పరిషత్ అధ్యక్షులు చందా చంద్రమ్మ, చేనేత జౌళీశాఖ అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బి.నరసింహారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడీ ఎస్.అప్పాజీ, ఏడీఓ బి.నరసింహారెడ్డి మాట్లాడుతూ చేనేత ముద్ర పథకం ద్వారా రుణం పొందడానికి ఇదివరకు బ్యాంకుల్లో ఎలాంటి రుణం తీసుకోని, సొంత మగ్గం కల్గిన చేనేత కార్మికులు అర్హులన్నారు. ఈ పథకం కింద ఇచ్చే రుణంలో 20శాతం లేదా 25వేల రూపాయలు ఏదీ ఎక్కువైతే దాన్ని రాయితీగా పొందే వీలుంటుందన్నారు. రుణాల కోసం చేనేత కార్మికులు దరఖాస్తులు అందిస్తే వాటిని రుణ మంజూరుకై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు పంపడం జరుగుతుందన్నారు. వారు రుణాలు మంజూరు చేస్తారని 6 నుంచి 7శాతం వడ్డీ రాయితీ లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నేతన్న నేస్తం సాయం పొందుతున్న చేనేత కార్మికులు, వివిధ కారణాల ద్వారా పొందని వారు కూడా ఈ పథకం ద్వారా రుణం పొందడానికి అర్హులేనన్నారు. ఎంపీపీ చందా చంద్రమ్మ మాట్లాడుతూ చేనేత ముద్ర పథకాన్ని ప్రతి చేనేత కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని రుణాన్ని పొంది తద్వారా అభివృద్ధి చెంది బ్యాంకులకు క్రమంతప్పకుండా రుణం చెల్లించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేనేతల అభ్యున్నతి కోసం ఎంతో పాటుపడుతున్నారని ఈ సందర్భంగా వివిధ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని చేనేత కార్మికులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువలులేని మండల కేంద్రం

**అగళి, మే 16 ప్రభాతవార్త**

ఎక్కడైనా చూశారా, మురుగు కాలువ లేని ఊరిని. అయితే ఇది ఇక్కడ వినండి మండల కేంద్రంలో మురుగు కాలువలు లేక మురికి నీటిని రోడ్లపైకే పంపుతున్నారు. టీ బంకుల వారు, కిరాణా షాపుల వారు ఇంటి యజమానులు, కూరగాయల వ్యాపారస్తులు ఇతరాత్ర వ్యాపారులు చెత్తా చెదారాన్ని రోడ్లపై వేస్తున్నారు. మురికి నీటిని రోడ్లపైనే చల్లడం మూలంగా అందులోనే పందులు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. ఒకటి రెండు చోట్ల మురికి కాలువలు ఉంటే వాటిని ఏకంగా మూసివేశారు. ఇప్పుడు మండల కేంద్రంలో మురికి కాలువలు లేని ఊరుగా నిలిచిపోయింది. మండల కేంద్రంలో ఇరుకైన రోడ్లపైనే ప్రయాణించాల్సిన పరిస్థితి. దీనికి తోడు మురికి కాలువలు లేక పోవడంతో చిన్న వీధుల్లోనే వాహన దారులు వాహనాలు నడపడం, పాదాచారులు నడవడం, మురికి నీటిలోనే అంతా జరుగుతోంది. పిల్లలు రోగాల భారిన పడకుండా ఉండాలంటే మురికి నీటి కాలువల నుంచి కాలువలను శుభ్రం చేస్తుంటే దోమలు, ఈగల బెడద ఉండదు. పందుల స్వైర విహారం జరగదు. ఫలితంగా రోగాల భారిన పడకుండా ప్రజలకు సౌకర్య వంతంగా ఉంటుంది. కావున సంంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని మండల కేంద్రంలో మురికి కాలువలు ఏర్పాటు చేయాల్సి ఉటుంది.

## దౌర్జన్యంగా దుకాణాన్ని తొలగింపు

**-న్యాయం కోసం బాధితుల వేడుకోలు**



తొలగిస్తున్న దుకాణం ముందు బాధితులు

**పెనుకొండ, మే 16 ప్రభాత వార్త :** ప్రభుత్వ స్థలంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న దుకాణాన్ని దౌర్జన్యంగా తొలగించారని బాధితులు రాజేష్ హరీష్ ధరణిలు ఆరోపించారు. మంగళవారం బాధజతులు విలేకరులతో మాట్లాడారు. మండలం పరిధిలోని దుద్దేబండ గ్రామంలో సర్వే నెంబర్ 454 ప్రకటన ఉన్న ఎనిమిది సెంట్ల ప్రభుత్వ స్థలంలో 22 ఏళ్లక్రితం చిన్న అంగడి పెట్టుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. ఈ నేపథ్యం లో 454 సర్వే నెంబర్‌లో కొంత భాగాన్ని కొందరు రాజకీయ నాయకులు కొనుగోలు చేశారన్నారు. కొనుగోలుదారులు అక్కడ ఉన్న దుకాణాన్ని తొలగిస్తే మీకు డబ్బు కడతామని చెప్పడంతో దుకాణాన్ని తొలగించేందుకు కుట్రలు పన్నారన్నారు. ప్రభుత్వ భూమిని వారి సర్వే నెంబర్లు ఉన్నట్లు చెబుతూ దౌర్జన్యంగా దుకాణాన్ని తొలగించి రోడ్డుపాలు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందనలో సైతం అర్జీలు ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందనలేదని వారు విమర్శించారు. రెవెన్యూ పోలీసు అధికారులు రాజకీయ నాయకుల వర్గీల్లతోని ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని వారు విమర్శించారు. దౌర్జన్యంగా తొలగించిన దుకాణాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## విద్యుత్ స్తంభం.. వీధి దీపం ఏర్పాటు చేయండి

**అగళి, మే 16 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అగళి, ఊడేవు వీధిలో విద్యుత్ స్తంభం లేక పోవంతో ఇక్కడ వీధి దీపం కూడా లేదు. ఫలితంగా ఆ కాలనీ వాసులు అంధకారంలో మగ్గుతున్నారు. ఆ వీధిలో ముళ్ల చెట్లు, కంపచెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. చెత్తా చెదారం పేరుకుపోయింది. ఆ వీధిలో పందులు, ఈగలు , దోమలు, కోళ్ల యదావిధిగా తిరుగుతున్నాయి. ఆ చెత్తలోనే మురికి నీరు వేయడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. మురికి అధికంగా ఉండటంతో దోమలు, ఈగలు అధికమై వాటి భారిన పడి ప్రజలు రోగాలకు గురవుతున్నారు. ఉదయం వేళల్లోనే ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లు పిచ్చి మొక్కల వల్ల అంధకారంగా ఉంటుంది. సాయంత్రం 5 గంటలైతే అక్కడ అంధకారం ఉంటుంది. ఇక రాత్రి వేళల్లో చెప్పనలవి కాదు. వీధి స్తంభం, వీధి దీపం ఉండి రెండు మూడు రోజులు వెలగక పోతేనే అక్కడ ఉండలేము. దశాబ్దాలుగా ఇక్కడ వీధి స్తంభం, వీధి దీపాలు లేక ప్రజలు గాఢ అంధకారంలో మగ్గుతున్నారు. వేసవి కావడంతో ఉక్కపోత వల్ల చీడ పురుగులు, పాములు, తేళ్లు రాత్రి వేళల్లో బయటికి వస్తాయి. వీధిదీపం ఉంటే వాటి నుంచి రక్షణ పొంద వచ్చు. స్తంభం, దీపం లేక ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో ఆ కాలనీ వాసులు బయటికి రావడానికి బిక్కుబిక్కుమంటున్నారు. అటువిద్యుత్‌అధికారులు చొరవ తీసుకుని విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయడంతోపాటు వీధి దీపాన్ని ఏర్పాటు చేస్తే సౌకర్య వంతంగా ఉంటుందని కాలనీవాసులు అంటున్నారు. ఆలస్యం చేయకుండా ఈచిన్నపనిని సంబంధితఅధికారులు చేసిపెట్టాలని కోరుతున్నారు.

## కేంద్ర మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజేపి నాయకులు



కేంద్ర మంత్రిని సన్మానిస్తున్న బిజేపి నాయకులు

**మడకశిర మే 16 ప్రభాతవార్త;** బిజేపి కేంద్ర సామాజిక న్యాయ సాధికారిత శాఖ సహాయ మంత్రి ఏ.నారాయణస్వామి జన్మదినోత్సవ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ రైల్వే పిఏసీ మెంబర్ మడకశిర బిజేపి నియోజకవర్గ ఇంఛార్జ్ తలుపుల గంగాధర్ మరియు బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్‌లు నారాయణస్వామికి శాలువా కప్పి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ రైల్వే పిఏసీ మెంబర్ మడకశిర బిజేపి నియోజకవర్గ ఇంఛార్జ్ తలుపుల గంగాధర్ మరియు బిజేపి రాష్ట్రకిసాన్‌మోర్చా రాయలసీమ జోనల్‌ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ కేంద్రమంత్రినారాయణస్వామి మరిన్నీ పుట్టినరోజులు జరుపుకోవాలని శ్రీఖాద్రిలక్ష్మీనరసింహస్వామిని ప్రార్థిస్తూ లడ్డూప్రసాదాన్ని అందజేశారు. ఈజన్మదినవేడుకల్లో పెద్దఎత్తున బిజేపినాయకులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవంపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**విడపనకల్లు, మే 16 ప్రభాతవార్త :** జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి వైరస్ ద్వారా సంభవిస్తుందని ఈ వైరస్ దోమల ద్వారా వ్యాప్తి చెంది డెంగ్యూ జ్వరాన్ని కలుగచేస్తుందన్నారు. గ్రామస్తులకు దోమల వల్ల వ్యాప్తిచెందే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇంటి ఆవరణలో నీరు నిల్వ వున్న పాత్రలు, తొట్టెలను, పాతటైర్లను, వేస్ట్‌ప్లాస్టిక్ గ్లాసుల్లో నీరు నిల్వ లేకుండా చేయడం వల్ల దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. సాయంత్రంపూట వేపాకు పొగ వేసుకోవడం, దోమతెరలు వాడడం, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చని డాక్టర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శర్మాస్‌వలి, మునెమ్మ, పంచాయతీ కార్యదర్శి వసుంధర, మహిళా పోలీసు నిహారిక, నూర్‌మహమ్మద్, శ్రావణి, లక్ష్మీ, ఆరోగ్యకార ్యకర్తలు, ఆర్‌డిటి టీచర్ సుంకన్న, ఆశాకార్యకర్తలు, వాలంటీర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రారంభం

**గుడిబండ, మే 16 ప్రభాతవార్త :** మండలంలో విత్తన వేరుశగన కావాల్సిన రైతులు నేటి నుంచి రైతు భరోసా కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సబ్సిడి ధరకు ఒక రైతుకు గరిష్టంగా మూడు బస్తాలు (92కెజిలు) ఇవ్వబడతాయని కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలను తీసుకుని రైతు భరోసా కేంద్రంలో అధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే ఒక్కో బస్తా ధర 1674 రూపాయలని తెలిపారు.

## సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు ఆటల పోటీలు



విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన

**అమరావురం, వే 16.ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న గ్రథాలయం నందు సమ్మర్ క్యాంపులో బాగంగా గ్రథాలయ అధికారి ఇబ్రహిమ్ అద్వార్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు పుస్తక పఠణం తదితర కార్యక్రమాలను వేసవి శిభిరంలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మారుతి, నరసింహామూర్తిలు పాల్గొని గ్రంథాలయం యెక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయ అధికారి ఇబ్రహిమ్ మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి శిభిరంలో భాగంగ జూన్ 11 వరకు కథలు, పుస్తక పఠణం, చిత్రలేకనం వివిద ఆటల పోటిలను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. గ్రంథాలయంలో వివిద పోటీ ఫరీక్షలకు కాలసిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రభుత్వం అనేక విజ్ఞాణంతో కూడిన పుస్తకాలను గ్రంథాలయం ద్వారా అందుబాటులోకి తీసుకోచ్చినట్లు అయన తెలిపారు.

## సాయి కృప జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోండి



ఆర్‌డిఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**ధర్మవరం, మే 16, ప్రభాతవార్త:** పట్టణంలో సాయి కృష జూనియర్ కళాశాల నందు ఓపెన్ టెన్త్ అడ్వాన్స్ టెన్త్ అంటూ అనుమతి లేని కోచింగ్ సెంటర్‌ని ఏర్పాటు చేసి విచ్చలవిడిగా ముందస్తు అడ్మిషన్లకు పాల్పడేందుకే ప్రయత్నిస్తున్నారని ఆ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పోతలయ్య, జగదీష్‌లు ఆర్‌డిఓకు వినతి పత్రం అందిచారు. అనంతరం వారు మాట్లాడుతూ రూల్స్ విరుద్ధంగా ప్రైవుట్ జూనియర్ కళాశాలలో కోచింగ్ సెంటర్లకు ఎలా పర్మిషన్ ఇస్తారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టాను సారంగా ఫీజులు వసులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య డిమాండ్ చేస్తుందని, అదేవిధంగా అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం వారికి రాష్ట్ర ప్రభుత్వం జూన్ 12వ తేది వరకు ఎవరు కూడా అడ్మిషన్ చేయకూడదని ఉత్తర్వులు జారి చేస్తే నిబంధనలు తుంగలోకి తోక్కి ఏ ఒక్క కళాశాల యాజమాన్యం కూడా ఆ ఉత్తర్వ్యులను లేక్క చేయకుండా ఇష్టాను సారంగా విచ్చలవిడిగా అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్నారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు మురళి, జహీర్, మహమ్మద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## అర్ధాంతరంగా అగిన రోడ్డు పనులు పూర్తి చేయండి

**- జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి**



జిల్లా అధికారుకి వినతి అందిస్తున్న దృశ్యం

**అమరావురం, వే 16, ప్రభాతవార్త:** మండల పరిధిలో అమరాపురం నుండి విరుపసముద్రం వరకు అర్ధాంతరంగా అగిన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అమరాపురం జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి జిల్లా ఫరిషత్ చైర్మన్ గిరిజమ్మ దృష్టికి తీసుకెల్లారు, అనంతపురం జిల్లా ఫరిషత్ కార్యలయంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ సమస్యను వివరించారు. గత రెండు సంవత్సరాలుగా కంకర తోలారు తారు వేయకపోడం వలన రోడ్డు పనులు అగిపోయింది. రోడ్డు ప్రమాధంలో వాహనాలు అదుపు తప్పి, చాలా ప్రమాధాలు చోటుచేసుకున్నాయని, అందులో ఇద్దరు మరణించినట్లు ప్రస్తుతం వేశవి కాబట్టి దుమ్ము వానాలు వేలుతున్నప్పుడు ప్రజలు మరియు వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్బంగా జడ్పి చైర్మన్ సమక్షంలో అర్ అండ్ బి ఎస్సి సంజీవయ్యకు వినతి సమర్పించినట్లు అమే తెలిపారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు



పేకాట రాయుళ్లు అరెస్టు దృశ్యం

**రొద్దం, వే 16, ప్రభాత వార్త:** మండల కేంద్రంలోని శ్యాపురం గ్రామ శివారుల్లో గల కంప చెట్ల వద్ద పేకాట ఆడుతున్న పేకాట స్థావరంపై దాడి చేసి. పేకాట అడిస్తున్న ఆర్గనైజర్స్ అశోక్, రాజప్పలతో పాటు మొత్తం 16 మంది పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకోని వారి వద్ద నుండి రూ.53,410 నగదు మరియు 6మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు రొద్దం ఎస్సై ఎం.నాగస్వామి తెలిపారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**రొద్దం, వే 16, ప్రభాతవార్త:** రొద్దం ప్రథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ ఎం.జగదీష్ బాబు మరియు డాక్టర్ సి.ఎస్.సోమశేఖర్, దంత వైద్యులు మోహన్ బాబు మరియు ప్రథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందరూ కలిసి రొద్దం గ్రామములో పురవీధుల గండా ర్యాలీ నిర్వహిస్తూ దోమ పుట్ట రాదు-దోమ కుట్ట రాదు. దోమలను నివారిద్దాం-అంటూ వ్యాధులను తరిమికోడదాం. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి. దోమతెరలు వాడండి-దోమకాటు నివారించండి. నిల్వ నీళ్ల దోమలకు పుట్టినిల్లు. ఆరోగ్యమే మహాభాగ్యం. దోమకాటు వద్దు దోమతెర ముద్దు. అను నినాదాలు చేస్తూ ప్రజలందరికీ డెంగ్యూ కారక దోమల గురించి, వాటిని నశింప చేయు పద్ధతుల గురించి క్షుణ్ణంగా డాక్టర్ ఎం.జగదీష్ బాబు గ్రామస్తులందరికి తెలియజేయడం జరిగింది.

## మండిపోతున్న ఎండలు..!!

**- బయట ఎండ..ఇంట్లో భరించలేని ఉక్కపోత**

**- ఉదయం 7 గంటల నుండే ప్రతాపం చూపుతున్న సూర్యుడు**

**- మధ్యాన్న సమయంలో నిర్మానుషంగా కనిపిస్తున్న రోడ్లు**



ఎండ తీవ్రత పెరుగడంతో మధ్యాన్నం ఒంటిగంట సమయంలో జనంలేక ఖాళీగా దర్శనమిస్తున్న ఉరవకొండలోని ప్రధాన కూడళి

**ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త :** గత వారం రోజులుగా ఎండ తీవ్రత పెరిగిపోతోంది. ఉదయం 7 గంటలు మోదలు సాయంత్రం 6 గంటల వరకు సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి 42 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకొని వడగాల్పులు వీస్తుండటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. బయట ఎండలు ఇంట్లో భరించలేని ఉక్కపోతతో సతమతమవా ్వల్సి వస్తోంది. ఇంట్లో ఫ్యాన్ గాలిలేనిది నిమిషం కూడా ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయి. పొట్టకూటి కోసం రోడ్లమీద వ్యాపారాలు చేసుకునేవారి పరిస్థితి మరింత దయనీయంగా కనిపిస్తోంది. ఉదయం మోదలు సాయంత్రం వరకు రోడ్డు పక్కన, తోపుడు బండ్లపైన పండ్లు, కూరగాయలు, బట్టలు, ఇతరత్రా నిత్యవసరాలు అమ్ముకునే చిరు వ్యాపారులు కనీసం గొడుగులు కూడా ఏర్పాటు చేసుకోకపోవడంతో వారు ఎక్కువగా వడదెబ్బకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రోడ్లపై వ్యాపారాలు చేసుకునే చిరువ్యాపారులకు వైద్య ఆరోగ్యశాఖ వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కనీస అవగాహన కల్పించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వం ఉదయం మోదలు రాత్రి వరకు రోడ్లపై ఉండే చిరువ్యాపారుల కష్టాలను కూడా గుర్తించి వారి ఆరోగ్యంపైకూడా దృష్టికేంద్రీకరించాల్సి ఉంది. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో షామియానాలు, ఇతరత్రా సదుపాయాల ఊసే లేకుండా పోయింది.

## దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు పాటిద్దాం..!

**- ఉరవకొండ, రాకెట్ల, పి.కౌకుంట్లలో జాతీయ డెంగ్యూ దినోత్సవం**

**- అవగాహన ర్యాలీలు, మానవహారాలు, కరపత్రాల పంపిణీ**



ఉరవకొండలో జరిగిన జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ

**ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త :** దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు పాటించడం ద్వారా భయంకరమైన డెంగ్యూ వ్యాధి నుండి రక్షించుకోవచ్చునని వైద్యులు సూచించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ఉరవకొండ ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ వినీత, రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పావని, మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మినాయక్ తదితరుల ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ, క్లాక్‌టవర్ కూడలిలో మానవహారం, కరపత్రాల పంపిణీ కొనసాగింది. అదేవిధంగా మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో స్థానిక పీహెచ్‌సీ నుండి వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో, పి.కౌకుంట్ల గ్రామంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అనికేత్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు కొనసాగాయి. ఈ సందర ్భంగా వైద్యులు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి మనిషి నుండి మనిషికి ఆడ ఏడిస్ ఈజిప్టి దోమల ద్వారా సంక్రమిస్తుందన్నారు. ఈ జాతి దోమపైన నల్లటి, తెల్లటి చారలు కలిగి ఉండుటవల్ల వీటిని టైగర్ దోమ అని కూడా పిలుస్తారన్నారు. ఈ దోమ మంచినీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడుతుందని ఇవి పగటిపూట మాత్రమే కుడుతాయన్నారు. ఈ వైరస్ వల్ల ఒకటి కంటే ఎక్కువ సార్లు కూడా డెంగ్యూ రావచ్చునని తెలిపారు. ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి, విపరీతమైన కండరాలు, కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పులు ఒక్కొక్కసారి శరీరంలో ఎర్రటి దద్దర్లు, చిగుళ్ల నుండి రక్తస్రావం, అధిక దాహం, నోరు ఎండిపోవడం వంటివి డెంగ్యూ లక్షణాలన్నారు. డెంగ్యూ వైరస్ ఇన్‌ఫెక్ట్ అయిన దోమకాటు తరువాత 3 నుంచి 14 రోజులలో డెంగ్యూ వ్యాధి రావచ్చునన్నారు. నివారణ చర్యల్లో భాగంగా ఇంటిలో నీటిని నిల్వ చేసుకునే పాత్రలపైన మూతలు పెట్టాలని, వారికి ఒకసారి అన్ని నీటి నిల్వలపు పారబోసి పాత్రలను శుభ్రంగా తుడిచి పెట్టుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కార్యకర్తలు నిమ్మల వెంకటేష్, రాఘవేంద్ర, హెల్త్ ప్రొవైడర్స్ ఆనంద్‌నాయక్, మమత, సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు సుభాషిణి, అర్చన, సుమలత, లక్ష్మి మాలాశ్రీ, రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సూపర్‌వైజర్ శ్రీధర్‌మూర్తి, సీహెచ్‌ఓలు భారతి, భవాని, ప్రియ హెప్సిబా, రూప, పి.కౌకుంట్ల పీహెచ్‌సీ లక్ష్మినరసమ్మ, సూపర్‌వైజర్లు చౌడప్ప, నాగరత్నమ్మ, ఆరోగ్య కార్యకర్తలు ప్రసాదరావు, నాగరాజు, ఏఎన్ఎం నీలావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయానికి 20వేల రూపాయలు విరాళం

**గోరంట్ల,మే 16 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బూదిలి సంచాయితీ గొల్లపల్లి గ్రామంలో గ్రామ దేవత గంగమ్మ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు క్రిష్ణమూర్తి మంగళవారం గంగమ్మ ఆలయానికి 29 వేల రూపాయలు విరిళాన్ని గొల్లపల్లి గ్రామానికి చెందిన బుగానిపల్లి అంజి, కుళ్ళాయప్ప, సీనప్పలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు అయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కారకయక్రమంలో వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మినాకాయణ, చింతకాయల అంజి, ఈశ్వర, ఎమ్మార్పిఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

**- జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమ**



విద్యార్థులతో ముచ్చటిస్తున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.మధు

**కనగానపల్లి, మే 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంను మంగళవారం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమ ఆకస్మిక తనిఖీ చేశారు. అలాగే వేసవి శిక్షణ శిభిరాలలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించారు. ఈ వేసవి కాలంలో గ్రంథాలయంలో 35 రోజులపాటు సాగుతున్న శిక్షణ శిభిరాల్లో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని చదువుతోపాటు డ్రాయింగ్, ఆట, పాటలు, కథలు మొదలైన వారితో విజ్ఞానం వినోదంతోపాటు మానసిక ఉల్లాసానికి ఈ శిభిరాలు ఎంతో ఉపయోగపడుతాయని విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులను ప్రశ్నలు వేసి ముచ్చటించారు. అనంతరం 40 లోలతో నిర్మిస్తున్న నూతన గ్రంథాలయ భవనాన్ని ఆమె పరిశీలించారు. భవన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రంథాలయ అధికారి గోవిందు, రిసోర్స్ పర్సన్ ఆవుల రామాంజినేయులు, పూజారి నాగ మునీంద్ర, సుబ్బరాయుడు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుని భౌతిక దేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**గోరంట్ల,మే 16 ప్రభాతవార్త:**

మేజర్ స్ఫుఆయితీ వైసీపీ నాయకులు షేక్ అతావుల్లా తండ్రి షేక్ రాజా మహమ్మద్ మవగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ మృతదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, పాటూరి లక్ష్మిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి(సమర), వార్డు మెంబర్ హిదాయతుల్లా, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మృత దేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

05ATP16_05ATP16.qxd 17-05-2023 AM 12:17 Page 1



# పార్టీ కోసం కష్టపడిన ఏ ఒక్కరిని విస్మరించం

## - ముదిగుబ్బ మండలంలో వైసిపి కోటను కూల్చాలి - ఇక్కడ ప్రజలకు ఏ కష్టం వచ్చినా మనం ఉన్నామన్న భరోసా కల్పించాలి - పరిటాల శ్రీరామ్

ముదిగుబ్బ, మే 16 ప్రభాతవార్త

పార్టీ కోసం పనిచేసిన ఏ ఒక్కరిని విస్మరించమని వారికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు వుంటుందని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శ్రీరామ్ మాట్లాడుతూ ముదిగుబ్బ మండలంలో రాబోయే ఎన్నికల్లో వైసిపి కోటను కూల్చాలని ఇక్కడ ప్రజలకు ఏ కష్టం వచ్చినా పార్టీ కార్యకర్తలు అందుబాటులో వుండాలని ముదిగుబ్బ మండల నాయకులకు శ్రీరామ్ పిలుపునిచ్చారు. పార్టీ కష్టకాలంలో వున్నప్పుడు ఎంతో మంది నాయకులు ఇక్కడ ధైర్యంగా వైసిపికి ఎదురొడ్డారని అటువంటి నేతలను పార్టీ ఎప్పటికి మరు వదన్నారు. నియోజకవర్గంలోని ముదిగుబ్బ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో చిత్రవాండ్లపల్లి, సానేవారిపల్లి, దొరిగిళ్లు, గాండ్ల వారిపల్లి, టిసిరేవు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ముది గుబ్బ మండలంలో వైసిపి నాయకుల అరాచకాలతో ఎంతో మంది ఇబ్బంది పడుతు న్నారని వారందరికి మనం మన పార్టీ అండగా నిలవాల న్నారు. గతంలో వైసిపి నాయకులను నమ్మి ఇక్కడ ప్రజలు ఓట్లు వేసి మోసపోయా రన్నారు. ప్రస్తుతం వైసిపి నాయకుల అరాచకాలు పెట్రేగి పోయాయన్నారు. నిరుపేద ఇంటి స్థలం దగ్గరి నుండి అన్ని వర్గాల ప్రజలను వైసిపి నాయకులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కొందరు నాయ కులు గ్రామాల్లో పెత్తనం చెలాయిస్తూ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులనే కాకుండా వైసిపి శ్రేణుల ను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వైసిపి నాయకులతో విసిగి వేసారిన ప్రజలకు మనం అండగా నివాల్సిన అవసరం వుందని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. 2019 ఎన్నికల్లో పార్టీ ఓటమి తరువాత వైసిపి నాయకుల చేతుల్లో ఎక్కువగా ఇబ్బంది పడింది ముదిగుబ్బ ప్రాంతం వారేనన్నారు. వారికి అండగా నిలబడే నాయకులు లేక చాలా కష్టాలు పడ్డారన్నారు. కొంతమంది టిడిపి నాయకులు ఎన్ని ఇబ్బందులు వచ్చినా ధైర్యంగా నిలబడ్డారని అలాంటి వారి ని పార్టీ ఎప్పటికి గుర్తుంచుకుంటుందన్నారు. ప్రస్తుతం టిడిపి సాను భూతి పరులే కాకుండా సామాన్యులు ఎవరైనా ఎక్కడ ఇబ్బంది పడ్డా మనం వున్నా మనే భరోసా ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కల్పించా లన్నారు. ఎంతటి వారు వున్నా తగ్గే ప్రసక్తేలేదని అవసరమైతే నేనే ఇక్కడికి వచ్చి కూర్చుం టానని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. పార్టీలోకి కొత్తగా వాస్తున్న వారిని పార్టీకి దూరంగా వుండి మళ్లీ యాక్టివ్ అవుతున్న వారికి అన్ని విధాలు గా సముచిత స్థానం కల్పిస్తామని వారికి ఏ కష్టం వచ్చినా మేమున్నామనేది మరవద్దని శ్రీరామ్ సూచించారు. ముదిగుబ్బ మండలంలో వైసిపి నాయకుల అరాచకాలు, వారు నిర్మించుకున్న కోటలు కూల్చే రోజులు దగ్గరలో వున్నాయని శ్రీరామ్ పేర్కొన్నారు.



మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

# ప్రపంచ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

నల్లచెరువు, మే 16, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ మల్లికార్జునరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర భంగా ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మండలంలోని పురవీధుల గుండా డెంగ్యూపై అవగాహన ర్యాలీని చేపట్టారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది అందరూ కలిసి జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా అవగాహన కల్పించి ఎలా అరికట్టాలని సిబ్బంది వైద్య సేవలో ముందుంటామని తెలిపారు. సిహెచ్ఓ రామచంద్రారెడ్డి మాట్లా డుతూ ప్రతి ఏడాది మే 16వ తేదిన ప్రపంచ డెంగ్యూ దినోత్సవంగా ప్రకటిం చారని, గ్రామాలలో ఆశా వర్కర్లు, ఏఎన్‌యంలు, ఎమ్ఎల్ హెచ్‌పిలు, విస్తృత స్థాయిలో వారి వారి సచివాలయ పరిధిలో గ్రామాలలో ప్రతి ఇంటికి సందర్శించి డెంగ్యూపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉం దని, వారానికి మించి నీటిని నిల్వ ఉంచరాదని, దోమల ఉత్పత్తి పేరగకుండా జాగ్రత్తపడాలన్నారు. డెంగ్యూ, మలేరియా కానీ ఇతర జబ్బులు రాకుండా ఇంటి బయట చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరిని కాపాడుకోవాలి కాబట్టి ప్రతి ఇంటిని సిబ్బంది సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పద్ధతులు పాటిస్తూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, తమ తమ ఇళ్ళలో వారానికి ఒక్కసారి నీటిని పారబోసి తాజా నీళ్ళను నింపుకోవాలని, ట్యాంక్‌లు ఇళ్ళలోని తొట్టెలు, బిందెలు శుభ్రంగా కడుక్కోవడం వల్ల దోమల ఉత్పత్తిని నివారించవచ్చన్నారు. తగిన జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాల నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో కదిరి మలేరియా సిబ్బంది రామాంజులు, బాషా, పిహెచ్ఎన్ భారతి, సూపర్‌వైజర్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్‌లు, సూర్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మున్న, ఏఎన్‌యంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది



డెంగ్యూ నిర్మూలించాలంటూ అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

# ముస్లిం మైనార్టీ యువత ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా కార్యక్రమం

## - శాస్త్రీయంగా చిన్నారులకు ఒడుగులు మంచిదే - అడిషనల్ డిఎమ్అండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఐనొద్దీన్‌ఖాన్

ఓబుళదేవరచెరువు, మే 16, ప్రభాతవార్త : చిన్నారుల జీవితం సుఖమయంగా, ఆరోగ్యకరంగా ఉండేందుకు ఖత్నా(ఒడుగులు) ఎంతగానో మేలు చేస్తుందని అడిషనల్ డిఎమ్అండ్‌హెచ్ఓ డాక్టర్ ఐనొద్దీన్‌ఖాన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ఓడిచెరువుకు చెందిన ముస్లిం మైనార్టీ యువత ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 35 మంది చిన్నారులకు ఖత్నా చేశారు. ఈ సందర భంగా డాక్టర్ ఐనొద్దీన్ మాట్లాడుతూ చిన్నారుల భావి జీవితాల్లో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుంటా ఒడుగులు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. దాంపత్య జీవితం సుఖమయంగా సాగిపోవడానికి, మహిళలు గర్భాశయ ఇన్‌ఫెక్షన్‌కు గురికాకుండా ఉంటారన్నారు. హెచ్ఐవి, క్యాన్సర్, భయంకరమైన సుఖరోగముల నుండి చక్కెర వ్యాధిగ్రస్తులైన పురుషులకు వారి యూరినరీ ఇన్‌ఫెక్షన్ రోగాలు సోకకుండా ఉంటారన్నారు. ఉచిత ఖత్నా కార్యక్రమం ఏర్పాటు చేసిన ఓడిసి ముస్లిం మైనార్టీ యువతకు అభినందనలు తెలియచేశారు. అనంతరం ఖత్నా చేయించుకున్న చిన్నారుల కుటుంబాలకు గోధమపిండి, కొబ్బరి, బెల్లం, నెయ్యి, రవ్వ, సేమియాలతో కూడిన నిత్యావసర సరుకులు, ఒక లుంగీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాజా, స్థానికులు ఫిరోజ్, సాదిక్, అబ్దుల్‌హుసేన్, షాను, నిజాం తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ

# గుండెపోటుతో కొమ్మిరి కుమార్ మృతి

అమడగూరు, మే 16 ప్రభాతవార్త

మండలంలోని గుండువారిపల్లి పంచాయతీ ఒండిమిద్దె గ్రామానికి చెందిన కొమ్మిరి కుమార్ (40) అనే వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు వున్నారు. బంధువులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కొమ్మిరి నాగరాజు జీవనాధారం కోసం చిత్తూరు జిల్లా మదనపల్లిలో ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల వాహనానికి డ్రైవర్‌గా జీవనం సాగించేవాడు. కొమ్మిరి కుమార్‌కు గతంలో కూడా గుండెపోటు రావడంతో హఠాత్తుగా మృతి చెందాడని తెలిపారు. మృతుని కుటుంబసభ్యులకు పలువురు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



కొమ్మిరి కుమార్ (ఫైల్ ఫోటో)

# రోడ్డు ప్రమాదంలో ఎంపిటిసి మృతి

## - ఒకరికి గాయాలు

తనకల్లు, మే 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఈతోడు పంచాయతీ ఎంపిటిసి ఈశ్వరప్ప మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై రాంభూపాల్ యాదవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు కొక్కంటి క్రాస్ ఆర్‌డిటి హాస్పిటల్ సమీపంలో ది ్వచక్రవాహనం లో ప్రయాణిస్తుండగా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడం జరిగింది. క్షతగాత్రులను అత్యవసర చికిత్స కోసం తరలిస్తుండగా ఎంపిటిసి ఈశ్వరప్ప మార్గం మధ్యలో మృతి చెందడం జరిగింది. ద్విచక్రవాహనంలో ఉన్న మరోక వ్యక్తి ఓబులేసు తీవ్రగాయాలు కావడంతో 108 వాహనం ద్వారా కదిరి ప్రభుత్వం ఆసుపత్రికి తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



మృతి చెందిన ఎంపిటిసి ఈశ్వరప్ప

# మా మెడికల్స్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరం

ఓబుళదేవరచెరువు, మే 16, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న మా మెడికల్ స్టోర్ వద్ద నేడు (బుధవారం) ఉచిత కంటి మరియు దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకుడు ఫిరోజ్ తెలియచేశారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ముజఫర్, దంత వైద్య నిపుణులు డాక్టర్ కార్తీక్‌రెడ్డిలు కంటి, దంత పరీక్షలు నిర్వహించి సమస్యలపై తగు సూచనలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ పేర్కొన్నారు. కంటి మరియు దంత సమస్యలతో బాధపడుతున్న మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రైతు భరోసా కేంద్రానికి చేరుకున్న వేరుశనగ విత్తన కాయలు

నల్లచెరువు, మే 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎం.అగ్రహారం రైతు భరోసా కేంద్రం చెవిటివారిపల్లి గ్రామానికి స్టాక్ 334 బ్యాగ్‌లు, పి.కొత్తపల్లి గ్రామ పంచాయతీకి 334 బ్యాగ్‌లు వేరుశనగ విత్తన కాయలు రావడం జరిగిందని ఏఓ భారతి తెలిపారు. రైతులకు కావాల్సిన ఆయా రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచామంటూ 30 కేజీల బ్యాగ్ ధర రూ. 2790 కాగా అందులో సబ్సీడి 40శాతం రూ. 1116, రైతు ధర రూ. 1674 ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చిన శాతంగా విత్తన కాయల స్టాక్‌ను పరిశీలించి రైతులకు నాణ్యమైన విత్తన కాయలను అందుబాటులో ఉంచామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులకు విత్తన పంపిణీ మరియు విత్తన నమోదు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.



విత్తన వేరుశనగ కాయలను పరిశీలిస్తున్న అగ్రికల్చర్ సిబ్బంది

# సమ్మర్‌క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

తాడిపత్రిఅర్బన్,

మే 16 ప్రభాతవార్త

పట్టణంలోని గ్రంథాలయంలో నిర్వహించే సమ్మర్‌క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి రవికుమార్‌నాయుడు పేర్కొన్నారు. సమ్మర్‌కా ్యంపులో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయంలో కథలు చెప్పించడం, డ్రాయింగ్ నేర్పించడం, తదితర వాటిని నేర్పిస్తున్నారు. ప్రతి ఒక్కరు పుస్తకపఠనం అలవాటు చేసుకో వాలన్నా దాని ద్వారా భాషపై పట్టు, విజ్ఞానం పెరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్య క్రమంలో రీసోర్స్ పర్సన్స్ రిటైర్ట్ ఉపాధ్యాయులు ఎస్.వీరారెడ్డి, వి.సూర్యనారా యణరెడ్డి, సేతు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

# జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా అప్రిషియేషన్ అవార్డు అందుకున్న కానిస్టేబుళ్లు

తాడిపత్రిఅర్బన్,

మే 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీ వనగర్ రెండవ రోడ్డులో కొన్ని రోజుల క్రితం రిటైర్డ్ తహశీల్దార్ శ్రీనివాసులు ఇంటిలో జరిగిన దొంగతనం కేసుకు సంబంధించి 5 లక్షల ప్రాపర్టీ రికవరీ చేసినందుకు గాను జిల్లా ఎస్పి శ్రీనివాసరావు చేతుల మీదుగా తాడిపత్రి డిఎస్‌పి కార్యాలయ ంలో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న భాస్కర్, రిజ్వాన వలిలు అప్రిషియేషన్ అవార్డులను అందుకున్నారు.



ఎస్‌పి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దృశ్యం

# యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి - ఎస్ఎఫ్ఐ

యాడికి, మే 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ విధి విధానాలు విద్యా వ్యవస్థను సమూలంగా అభివృద్ధి చేయబడుతోందని, అందులో భాగంగా జగనన్న వసతిదీవెన, అమ్మఒడి, గోరుముద్ద, జగనన్న విద్యాదీవెన, నాడు - నేడు లాంటి అనేక రకాల కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తోందని సంఘం సభ్యులు తెలిపారు. అయితే తాడిపత్రి నియోజకవర్గంలో అతిపెద్ద మండలమైన యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం శోచనీయమన్నారు. ప్రతి ఏడాది దాదాపు 800 మంది విద్యార్థులు 10వ తరగతి ఉతీ ్ర్ణులై ఉన్నత విద్య కోసం బయటి ప్రాంతానికి వెళుతున్నారని అయితే ఆ విద్యను అభ్యసించడానికి దాదాపు 30 కిలోమీటర్ల వర కు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిం దని, దీంతో అష్టకష్టాలు ఎదుర్కొని ఉన్నత చదువుల కో సం విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళుతున్నారని మరి కొంతమంది 10వ తరగతి విద్యతోనే చదువును చాలిస్తున్నారని వారు ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికా రులు, ప్రజాప్రతినిధులు సమ న్వయంతో యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో భారత విద్యార్థి ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# .డెంగ్యూకు మెరుగైన వైద్యం అందుబాటులో - డాక్టర్ శివ కృష్ణ

రాప్తాడు, మే 16 ప్రభాతవార్త

ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి విపరీతమైన కండరాలు, కీళ్ల నొప్పులు, కంటి కదలిక తగ్గటం, నొప్పి, ఒక్కొక్కసారి శరీరంలో ఎర్రటి దద్దుర్లు, చిగుళ్ల నుంచి రక్తస్రావం, అధిక దాహం, నోరు ఎండిపోవడం వంటి లక్షణాలు మన శరీరంలో ఉంటే డెంగ్యూ జ్వరంగా పరిగణించ వచ్చని డాక్టర్ శివ కృష్ణ తెలియజేశారు. రాప్తాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జాతీయ డెంగ్యూ దినోత్సవంను నిర్వహించారు. ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలతో కలిసి డెంగ్యూ లక్షణాల గురించి ప్రజలకు తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇంటి లోపల, ఇంటి ఆవరణంలో ఎక్కడా మూతలేకుండా కొద్దిగా నీళ్ల కూడా నిల్వ ఉండకూడదన్నారు. వీటితోపాటు పలు జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుణ లక్ష్మినరసమ్మ, ఆశాకార్యకర్తలు గాయత్రి, అరుణ సువర్ణ, చంద్రకళ, లక్ష్మినరసమ్మ, ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# నూతన వైద్యుడు బాధ్యతలు స్వీకరణ

యాడికి, మే 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నూతన వైద్యునిగా డాక్టర్ శ్రీరామ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించినట్లు వైద్యాధికారి శ్రీనివాసులురెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో నలుగురు వైద్యులు ఇక్కడ విధులు నిర్వహిస్తుండగా పూర్వపు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఉన్నత విద్య అభ్యసించడానికి వెళ్లగా మిగిలిన ఇరువురు బదిలీపై వెళ్లారు. దీంతో వైద్యా ధికారిగా శ్రీనివాసులురెడ్డి బాధ్యతలు స్వీకరించి ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. మరి కొంత మంది వైద్యులు యాడికి ప్రభుత్వాసుపత్రికి రావాల్సిన అవసరం ఎంతైనా వుందని ప్రజలు కోరుకుంటున్నారు.



బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శ్రీరామ్‌కుమార్

# యాడికిలో జె.సి అశ్మిత్‌రెడ్డి జన్మదినవేడుకలు

యాడికి, మే 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తేదేపా కార్యాలయం, మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు ఎస్‌వి ఎలక్ట్రానిక్స్ దుకాణంలో మంగళవారం తెలుగుదేశంపార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి జె.సి అశ్మిత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాటాడుతూ వచ్చే ఎన్నికల్లో జె.సి అశ్మిత్‌రెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనం దరిపై వుందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, రాజశేఖర్, గోపాల్‌నాయుడు, మధురాజు, దడియాల ఆది, మెకానిక్ లక్ష్మణ్, నీలకంఠారెడ్డి, రామకృష్ణ, మోపిరెడ్డి, తిప్పారెడ్డిపల్లి ఆదినారాయణ, డేవిడ్, విజయ్, శ్రీనివాసులు, బాలు, తదితరులు పాల్గొన్నారు.



. జెసి అశ్మిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# డెంగ్యూపై అవగాహన సదస్సు

పెద్దపప్పూరు,

మే 16 ప్రభాతవార్త

జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డెంగ్యూపై డాక్టర్లు కళ్యాణ్‌కు మార్, ఉషారాణిలు అవగాహన సదస్సుతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగూ ్య జ్వరం రాకుండా తీసుకో వాల్సి జాగ్రత్తల గురించి, జ్వరం వచ్చిన వారు తీసుకోవాల్సిన చికిత్స విధా నం గురించి వైద్యులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు కుట్టకుండా రాత్రి సమయాల్లో దోమతెరలు వాడాల న్నారు. అదేవిధంగా ఆశాకార్యకర్తలకు దోమతెరలు పంపిణీ చేశారు. వైద్యుల ఆధ్వర్యంలో స్లంఏరియాలో నివసించే వారికి దోమతెరలను పంపిణీ చేశారు.



డెంగ్యూపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# వృద్ధాశ్రమాల్లో అన్నదానం

యాడికి, మే 16 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జె.సి ఫ్యామిలీ అభిమానులు వృద్ధా శ్రమాల్లో మంగళవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు మెకానిక్ లక్ష్మణ్ తెలిపారు. యాడికి మండల కేంద్రంలోని కోనరోడ్డు లో వున్న చవ్వా అశ్వర్థమ్మ వృద్ధాశ్రమ, రాయలచెరువులోని లీలావతి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె.సి ఫ్యామిలీ అభిమాని గండికోట లక్ష్మణ్ మిత్రబృందం, పెద్దఎత్తున అభిమానులు, ఆశ్రమాల్లోని వృద్ధులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న లక్ష్మణ్ అభిమాన సంఘం వారు

# బొలెరో వాహనం బోల్తా - యాడికి వాసులకు తీవ్రగాయాలు



ప్రమాదంలో గాయపడిన వారు

యాడికి, మే 16 ప్రభాతవార్త

బొలెరో వాహనం ద్విచక్రవాహనంతో ఢీ కొన్న సంఘటనలో తీవ్ర గాయాలపాలైనట్లు యాడికి గ్రామస్తులు తెలిపారు. యాడికి గ్రామం రాఘవేంద్రకాలనీ తెలుగుదేశం కొట్టాల కాలనీకి చెందిన భక్తులు నంద్యాల జిల్లా పెద్దపాయి గ్రామంలో సుంకులమ్మ అమ్మవారి జాతర నిర్వహించుకుని తిరిగి వస్తూ వుండగా టాటా ఐచర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో పలువురికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. అటువైపు ద్విచక్రవాహనం అందులో ప్రయాణిస్తున్న రాజు, ఆదిలక్ష్మీ అనే వారికి తీవ్రగాయాలైనట్లు బాధితులు తెలిపారు. గాయపడిన వారిలో వాహన చోదకుడు మనోజ్‌రాజకుమార్, పూజిత, రా ము, లక్ష్మి, నందగోపాల్ తదితరులు వున్నట్లు స్థానికులు తెలిపారు. వీరిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అందులో నరసింహ అనే వ్యక్తి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అనంతపురంకు, నందగోపాల్‌ను కర్నూల్‌కు తరలించి మెరుగైన వైద్యచికిత్సలు నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు గుత్తి గ్రామానికి చెందిన వారని తెలిసింది.

# మృతి చెందిన రైతు కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం చెల్లించాలి

పుట్లూరు, మే 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆం ధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో పంట రుణం రెన్యువల్ చేయడానికి వచ్చి సంతకం చేసిన తరువాత అకస్మాత్తుగా మృతి చెందిన శనగల గూడూరు గ్రామానికి చెందిన రైతు వెంకటరామిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం 20 లక్షల రూపాయల పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విటి రామాంజినేయులు మాట్లాడుతూ బ్యాంకు వద్ద సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఎండ వేడిమి తట్టుకోలేక రైతు మృతి చెందడం జరిగిందన్నారు. కావునా బ్యాంకు యాజమాన్యం, ప్రభుత్వం రైతు కుటుంబానికి 20 లక్షల రూపాయల పరిహారం ప్రకటించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఏపి రైతుసంఘం మండల కార్యదర్శి వెంకటచౌదరి, ఏపి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.సూరి, రైతు సంఘం నాయకులు నాగభూషణం, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాలు రెన్యువల్ చేస్తూ రైతు మృతి

పుట్లూరు, మే 16 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో బ్యాంకు రుణాలు రెన్యువల్ చేస్తూ గుండె ఆగి ఓ రైతు మృతి చెందిన సంఘటన పుట్లూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో మంగళ వారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని ఎస్.గూడూరు గ్రామానికి చెందిన వెంకటరామిరెడ్డి అనే రై తు తన పంట రుణాలు రెన్యేవల్ చేయ డానికి వచ్చి దస్తావేజులపై సంత కాలు చేసే క్రమంలో ఒక్కసారిగా గుండె ఆగిపోవడంతో అక్కడే కుప్పకూలి పోయాడు. వెంటనే అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, రైతులు వైద్యాధి కారులకు సమాచారం అందించేలోపే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. బ్యాంకు వద్ద నీడ, నీరు వసతులు కల్పించాలని పలువురు రైతులు కోరుతున్నారు.



మృతి చెందిన రైతు వెంకట రామి రెడ్డి

# ఎమ్మెల్యే నాగేంద్రకు బెదిరింపు కేసులో ఇద్దరు అరెస్ట్

బళ్లారి, మే16, ప్రభాతవార్త ; కర్ణాటక విధానసభ ఎన్నికల ఫలితాలు వెలువడగానే ఎన్నికల్లో గెలుపొందిన బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్రపై మారుణాయుధాలతో దాడికి యత్నించిన నలుగురి నిందితుల్లో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి కోర్టు కస్టడీకి తరలించినట్లు, దర్యాప్తు చేపట్టినట్లు కౌల్‌బజార్ పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితులు స్థానిక దేవీనగర్ బసవన్నకుంటకు చెందిన విష్ణు వెంకటేష్(2), బి.రమేష్(39)లుగా పోలీసులు తెలిపారు. ఎమ్మెల్యే బి.నాగేంద్రపై దాడి జరిపేందుకు ప్లాన్ వేసుకున్న బృందంలోని మరో ఇద్దరు దుండగులు పరారీ కాగా, వారి కోసం పోలీసు బృందాలను నియమించి గాలింపు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ తెలిపారు. ఈనెల 13వ తేదీన శనివారం ఓట్ల లెక్కింపు పూర్తి అయిన అనంతరం ఓట్ల లెక్కింపు కేంద్రం నుంచి విజయోత్సవ ర్యాలీలో శ్రీ కనకదుర్గమ్మ గుడివైపు రోడ్డుపై అభిమానుల ఊరేగింపు ర్యాలీలో పాల్గొని వస్తున్న ఎమ్మెల్యే బి.నాగేంద్ర వద్దకు శుభాకాంక్షలు తెలిపే నెపంతో వచ్చిన నలుగురు వ్యక్తుల వద్ద మారుణాయుధాలు ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే భద్రతా సిబ్బంది తక్షణమే నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న కత్తులను స్వాధీనం చేసుకుని ఎమ్మెల్యేకు రక్షణ కల్పించారు.

# బళ్లారిపై పట్టుకోల్పోయిన రెడ్డిబ్రదర్స్

## - ఎన్నికల్లో గాలి కరుణాకర్‌రెడ్డి, గాలి సోమశేఖర్‌రెడ్డి, గాలి లక్ష్మిఅరుణ, శ్రీరాములు ఓటమి

బళ్లారి, మే16, ప్రభాతవార్త ; కర్ణాటక విధానసభ ఎన్నికల్లో అంచనాలకు మించి ఫలితాలు వచ్చాయి. ప్రముఖంగా బీజేపీకి భారీ విఘాతం కలిగింది. గతంలో బళ్లారిలో బీజేపీ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేయడంలో విజయం సాధించిన రెడ్డిబ్రదర్స్ అండ్ టీం ఘోరంగా ఓటమిపాలయ్యింది. బళ్లారి జిల్లాను ఈ ఎన్నికల్లో ఓల్పోవడం రెడ్డిబ్రదర్స్ పాలిట పెద్ద నష్టమే. బళ్లారి జిల్లాలో మళ్లీ కాంగ్రెస్ పట్టు సాధించడంతో ఆర్థికంగా, రాజకీయంగా రెడ్డిబ్రదర్స్ టీంకు తీవ్ర నష్టమే కానుంది. 2008 విధానసభ ఎన్నికల్లో అఖండ బళ్లారి జిల్లాలోని 9 క్షేత్రాల్లో 8 క్షేత్రాలను బీజేపీ గెలిచింది. అయితే ఈసారి ఎన్నికల్లో బళ్లారి జిల్లాలోని ఐదు క్షేత్రాలను, కొత్తగా ఏర్పడిన విజయనగర జిల్లాలో రెండు క్షేత్రాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బీజేపీకి కేవలం ఒక స్థానం మాత్రమే దక్కింది. బళ్లారి జిల్లా ఒకానొక సమయంలో కాంగ్రెస్ కంచుకోటగా ఉండేది. ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 1999 లోక్‌సభ ఎన్నికల్లో బళ్లారి నుంచి పోటీ చేశారు. అనంతరం రెడ్డి బ్రదర్స్ జిల్లాలో తమ ప్రాబల్యాన్ని చాటుకున్నారు. 2008 ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు దోహదపడింది. మైనింగ్ రంగంలోకి దిగి గాలి జనార్దన్‌రెడ్డి సోదరులు గాలి సోమశేఖర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఆప్తుడు బి.శ్రీరాములతో కలిసి పార్టీని తమదైన ప్రాబల్యాన్ని జిల్లాలో బలోపేతం చేసుకున్నారు. దీని ఫలితంగా 2008 ఎన్నికల్లో జిల్లాలోని 9 స్థానాల్లో ఎనిమిదింట బీజేపీ గెలిచి కాంగ్రెస్‌కు ఒక స్థానం మాత్రమే దక్కింది. 2013 ఎన్నికల్లో రాజకీయ సమీకరణ మారింది. జనార్దన్‌రెడ్డి జైలుకు వెళ్లారు. బి.ఎస్.యడియూరప్ప, బి.శ్రీరాములు తమదైన రాజకీయ పార్టీలను పెట్టుకున్నారు.

ఈ అన్ని అంశాలు బళ్లారిలో బీజేపీని దుర్బలం చేశాయి. 2013 ఎన్నికల్లో 9 స్థానాల్లో నాలుగు స్థానాలను గెలవడం ద్వారా కాంగ్రెస్ తన సంఖ్యను పెంచుకుంది. బిఎస్ఆర్ కాంగ్రెస్ 02, బీజేపీ-జేడీఎస్ ఒకో ్క స్థానంలో గెలిచాయి. 2018 ఎన్నికల్లో అసంతృప్తి నాయకులు మళ్లీ బీజేపీలోకి చేరారు. ఇది పార్టీకి నాలుగు స్థానాలను, కాంగ్రెస్ ఐదు స్థానాలను గెలిచేందుకు దోహదపడింది. అనంతరం జిల్లా విభజన జరుగగా, బళ్లారి, విజయనగర జిల్లాలకు చెరో ఐదు స్థానాలు దక్కాయి. అయితే ఐదు సంవత్సరాల వ్యవధిలో అంతా మారింది. తాజాగా బళ్లారి ఐదు, విజయనగర జిల్లాలో రెండు స్థానాల్లో కాంగ్రెస్ విజయభేరి మోగించింది. బీజేపీ కేవలం ఒక స్థానాన్ని గెలవడంతో సరిపెట్టుకుంది. మిగిలిన రెండు జేడీఎస్, స్వతంత్ర్య అభ్యర్థి స్వాధీన పరుచుకున్నారు. సోమశేఖర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, గాలి జనార్దన్‌రెడ్డి భార్య లక్ష్మిఅరుణ, బి.శ్రీరాములు దారుణంగా ఓడిపోయారు. కొప్పళ జిల్లా గంగావతి నుంచి పోటీ చేసిన గాలి జనార్దన్‌రెడ్డి మాత్రం గెలుపొందారు. బళ్లారి జిల్లా నుంచి ప్రవేశంపై నిర్బంధం ఉన్నందున రెడ్డి బ్రదర్స్ గత వైభవం పునరావృత్తమయ్యే అవకాశాలు ప్రస్తుతం క్షీణించాయని చెప్పవచ్చు.



ఓటమి చవిచూసిన గాలి బ్రదర్స్, ఆప్తుడు శ్రీరాములు, గాలి లక్ష్మిఅరుణ

